క్లుప్తంగా

నేటి నుంచి విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు



కట్ట మైసమ్మ ఆలయం

ఆమనగల్లు: పట్టణంలోని సురసముద్రం చెరువు కట్టపై పునర్నిర్మించిన కట్టమైసమ్మ దేవాలయంలో ఈ నెల 21 నుంచి 23 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలను గాయత్రీదేవి ఉపాసకురాలు నారాయణి ప్రత్యంగిరా మాతాజీ ఆధ్వర్యంలో జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21న గణపతిపూజ, అంకురార్పణ, మధ్యాహ్నం అమ్మవారి విగ్రహ దర్శనం, ఊరేగింపు, కలశ స్థాపన, 22న మహా యజ్ఞం, 23న విగ్రహ ప్రతిష్ఠ, హోమం జరపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఉత్సవాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి పాల్గొననున్నారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని వెంకటయ్య కోరారు.

సేవతోనే సమాజంలో గుర్తింపు

కడ్తాల్: సేవతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇందులో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, యాదయ్య, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపాల్, యూత్ మండల అధ్యక్షుడు ఇర్షాద్, మాజీ ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, పాండు నాయకులు నర్సింహ్మా, సేవ్యానాయక్, బిక్కు నాయక్ , కృష్ణ,అంజి, సేవ్యానాయక్, నర్సింహ, సూర్య, రాజు, శంకర్, కృష్ణ, శ్రీను ఉన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

తలకొండపల్లి: మైదానాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామీణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి కోరారు. క్రీడలు యువతలో మానసికోల్లాసం, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. మంగళవారం మండల పరిధి రాంపూర్‌లో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, తదితర మెటీరియల్‌ను ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత చదువుతో పాటు ఆటల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హరిమోహన్‌రెడ్డి, మధు, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్, శివ, బాలకృష్ణ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ ఆదర్శం

ఆమనగల్లు: సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శంగా నిలిచాయని కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిణి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ రమేశ్‌బాబు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. లయన్స్‌క్లబ్‌లు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ఇందులో లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి గోవింద్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్, రమేశ్, రవిగౌడ్, కృష్ణ, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేశ్, వీరేశ్ ఉన్నారు.

హామీని నిలబెట్టుకోవాలి



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

తుర్కయంజాల్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు యాదిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగయ్య గౌడ్ ఉన్నారు.

పీహెచ్‌సీ ఏర్పాటయ్యేనా?

- వైద్య సదుపాయం లేక ప్రజల ఇబ్బంది
- ఆరోగ్య సమస్యలతో ప్రైవేటు ఆస్పత్రులకు పరుగు
- మండలంలో 108 వాహనం కరువు



మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం

కడ్తాల్: మండల ప్రజలకు వైద్యం అందని ద్రాక్షే అయింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ఎనిమిదేళ్లుగా ఎదురు చూస్తున్నా.. కలగానే మిగిలింది. దీంతో చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా.. ప్రైవేటు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. సుమారు 40 వేలకు పైగా జనాభా కలిగిన కడ్తాల్ మండలంలో ప్రభుత్వ వైద్యం ఆరోగ్య ఉప కేంద్రాలకే పరిమితమైందని, జనాభాకు అనుగుణంగా మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

వైద్య సదుపాయాలు నిల్

రాష్ట్ర రాజధానికి 40 కి.మీల దూరంలో ఉన్న కడ్తాల్ దినదినాభివృద్ధి చెందుతున్నా.. వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందని స్థానికులు తెలిపారు. సర్కారు వైద్య సేవలు కరువవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగు తీయాల్సి వస్తుందని వాపోతున్నారు. పగటి పూట ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ఉన్నప్పటికీ.. రాత్రి వేళల్లో ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వారి ప్రాణాలకే ముప్పు కలిగేలా ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మండల కేంద్రం మీదుగా శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారి ఉండటంతో తరచూ ప్రమదాలు జరుగుతుంటాయని, ఈ ఘటనల్లో గాయపడిన క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడానికి మండల కేంద్రంలో 108 వాహనం లేదని వెల్లడించారు. ఇతర ప్రాంతాల నుంచి రావాలంటే అరగంట పాటు వేచి చూడాల్సిందేనంటున్నారు. వాహనం రావడం ఏమాత్రం ఆలస్యమైనా బాధితుల ప్రాణాలకు గ్యారంటీ లేదని వాపోయారు. ప్రైవేటు వాహనాల్లో ప్రైవేటు వైద్యశాలలకు తరలిస్తే.. సరైన అందడం లేదని బాధిత కుటుంబీకులు తెలిపారు. ఈ కారణంగా ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయినట్లు సమాచారం.

మైసిగండి పీహెచ్‌సీ ఉన్నా..

2018లో మైసిగండిలో పీహెచ్‌సీ ప్రారంభించారు. అందులో రెండు డాక్టర్ పోస్టులు ఉండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. మరొకరు డిప్యుటేషన్‌పై వెళ్లారు. ప్రస్తుతం ఒక ఫార్మసిస్ట్, ఎంపీహెచ్‌ఈవో, ఇద్దరు స్టాఫ్‌నర్స్, ఒక ల్యాబ్ టెక్నీషియన్‌తో పీహెచ్‌సీ కొనసాగుతోంది. పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేక సరైన వైద్య సేవలు అందటం లేదు.

సిబ్బందిని నియమించాలి



సిబ్బంది కొరతతో మైసిగండి పీహెచ్‌సీలో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదు. ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా.. పట్నం పోవాల్సి వస్తోంది. వైద్యులను నియమించి 24 గంటల పాటు అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి.

– మహేశ్, కడ్తాల్ మండలం

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి



మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఏర్పాటుతో పాటు, 108 వాహనం కేటాయించాలి. ఎవరికి ఏ ఆపద వచ్చినా.. ఏమైనా ప్రమాదాలు జరిగినా అంబులెన్స్ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. స్థానికంగా పీహెచ్‌సీతో పాటు అంబులెన్స్‌ను అందుబాటులో తేవాలి.

– లాయక్‌అలీ, మార్కెట్ మాజీ డైరెక్టర్, కడ్తాల్

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



మండల పరిధిలో అధికంగా గిరిజన తండాలు ఉన్నాయి. పేదలకు ప్రైవేటు వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేదు. ప్రైవేట్ డాక్టర్ల వైద్యం కూడ ఉదయం నుంచి సాయంత్రం వరకే పరిమితమైంది. ఆస్పత్రి ఏర్పాటు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. ఆస్పత్రి భవనానికి స్థల పరిశీలన చేస్తున్నాం. ఎమ్మెల్యే సహకారంతో త్వరలో హాస్పిటల్ ఏర్పాటుకు కృషి చేస్తాం.

– గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు, కడ్తాల్

వంతెన కట్టరు.. వెతలు తీరవు



సూర్యోదయ కాలనీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఇబ్రహీంపట్నం: చిన్నపాటి వర్షాలకే రోడ్డంతా బురదమయం అవుతుందని, వంతెన ఏర్పాటుకు ఏళ్లుగా ఎదురు చూస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని రాయపోల్ గ్రామం సూర్యోదయ కాలనీ ప్రజలు ఆరోపించారు. మంగళవారం కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయం అయిందని తెలిపారు. దీంతో వాహనాలు కాదు కదా.. కనీసం కాలినడకన వెళ్లలేని దుస్థితి నెలకొందని వాపోయారు. రాయపోల్ గ్రామ సూర్యోదయ కాలనీకి, మందగూడకు వెళ్లే దారిలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని స్థానికులతో పాటు.. వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 లక్షల డీఎంఎఫ్ నిధులు కేటాయిస్తున్నట్లు గతంలో నాటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రకటించారు. 6 అక్టోబర్ 2023లో శంకుస్థాపన చేశారు. ఏమైందో ఏమోకాని వంతెన పనులు మొదలు పెట్టలేదు. ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. పలుమార్లు అధికారులు కొలతలు తీసుకున్నా.. పనుల్లో జాప్యం జరుగుతూనే ఉంది. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మంచాల: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ రజినీకర్ అన్నారు. మంగళవారం మండల పరిధి మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఉన్నతంగా ఎదగాలంటే క్రమ శిక్షణతో మెలగాలన్నారు. కష్టపడి చదువుకొని కన్న వారికి, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పేరుప్రఖ్యాతులు తేవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆలే కిరణ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రజినీకర్ తదితరులు

సంక్షిప్త వార్తలు

◆ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన

ఇబ్రహీంపట్నం: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు అధికారులు మంగళవారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ పరిధి నుంచి సుమారు 10 వేల అర్జీలు వచ్చాయి. ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలిస్తున్నారు.

◆ రోడ్డుకు మరమ్మతు చేయించండి

యాచారం: తక్కళ్లపల్లి గ్రామం నుంచి తక్కళ్లపల్లి గేట్ సాగర్ వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిందని మాజీ సర్పంచ్ శ్రీశైలం అన్నారు. అధ్వాన రోడ్డుతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే రహదారికి మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీఓ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో గ్రామస్తులు నితిన్, కార్తీక్ ఉన్నారు.

◆ నీటి సమస్యకు చర్యలు

కడ్తాల్: కేజీబీవీ పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ప్రత్యేక నిధులతో నూతనంగా బోరు డ్రిల్లింగ్ వేయించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలను డీఈఓ సుశీందర్‌రావు సందర్శించారు. పాఠశాల ఆవరణలో బోరు పాయింట్‌ను గుర్తించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ.. స్థానిక అధికారులతో బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఇందులో నోడల్ అధికారి జంగయ్య, ఎస్‌ఓ అనిత, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ సెక్రటరీ భీముడు, ఉపాధ్యాయులు రాధ, ప్రియాంక ఉన్నారు.

◆ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

తలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సమగ్ర కుల గణన చేసి, బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించి బీసీల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.

◆ గ్రామదేవతలకు జలాభిషేకం

మాడ్గుల: వర్షాలు సకాలంలో కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని మండల కేంద్రంలో మంగళవారం గ్రామ దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం దేవతా మూర్తులకు జలాభిషేకం చేశారు. ఇందులో మాజీ ఉపసర్పంచ్ రాములు, సురేష్, కరుణాకర్, పర్వతాలు, లక్ష్మయ్య, అలివేలు, శ్రీను ఉన్నారు.

◆ లంబాడీ సంప్రదాయానికి ప్రతీక తీజ్



తలకొండపల్లి: లంబాడీ సంప్రదాయానికి ప్రతీక తీజ్ అని గిరిజనులు అన్నారు. మండల పరిధి హర్యానాయక్‌తండాలో తీజ్ వేడుకలను గిరిజన యువతులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు ఈ మొలకల పండుగను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం యువతులు వెదురు బుట్టల్లో మొలకలను ఉంచి, తలపై ఎత్తుకొని ఊరేగింపుగా మేరమ్మ సనిధికి చేరారు. అనంతరం పూజలు చేశారు.

◆ అండర్‌పాస్ వంతెన నిర్మించాలని..

అబ్దుల్లాపూర్‌మెట్: పసుమాములకు వెళ్లే దారిలో అండర్ పాస్ వంతెన నిర్మాణం చేపట్టాలని పెద్ద అంబర్‌పేట, పసుమాముల ప్రజలు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 4లైన్లుగా ఉన్న రోడ్డును 8 లైన్లుగా విస్తరించడం మంచిదేనని, ఇదే సమయంలో పసుమాముల వైపునకు వెళ్లేందుకు వీలుగా అండర్ పాస్ వంతెన నిర్మించాలని కోరారు. వంతెన నిర్మించకపోతే ఆ ప్రాంత ప్రజలు, 100కు పైగా కాలనీవాసులు, విద్యార్థులు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రుణమాఫీ కోసం రైతుల తిప్పలు

వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు



పట్నం వ్యవసాయ కార్యాలయంలో రుణమాఫీ కోసం ఆరా తీస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నం: మూడు విడతల్లో రుణామాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జూలై 18, 30, ఆగస్టు 15న మూడు విడతలుగా రుణమాఫీ చేసింది. ఇందులో లక్ష, లక్షన్నర లోపు మాఫీ కానీ రైతులకు మూడోసారి సమస్య పరిష్కారం అవుతుందని అప్పట్లో అధికారులు తెలిపారు. కానీ మూడోసారి కూడా లబ్ధిపొందని అన్నదాతలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమకు ఎందుకు మాఫీ కాలేదంటూ అధికారులను నిలదీస్తున్నారు. దీంతో ఆధార్, బ్యాంకు ఖాతాలు మ్యాచింగ్ కాకపోవడం, ఒకే కుటుంబంలో రెండు లక్షల కంటే ఎక్కువ రుణం పొందటం, కుటుంబ నిర్ధారణ తదితర కారణాల వలన మాఫీ జరగలేదంటూ రైతులకు అధికారులు నచ్చ చెబుతున్నారు. తిరిగి కొత్తగా లబ్ధిపొందని వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయినప్పటికీ.. ప్రభుత్వం తమకు రుణామాఫీ చేస్తుందో లేదోనని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మాజీ ఎంపీపీ నిర్మల



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

తలకొండపల్లి: పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని మాజీ ఎంపీపీ తిర్మణి నిర్మల అన్నారు. ప్రస్తుత వర్షాలకు నీరు నిలువ ఉండటం, పరిశుభ్రత లోపించడం, తాగు నీరు కలుషితం కావడం వలన రకరకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. మంగళవారం మండల పరిధి జంగారెడ్డిపల్లిలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. ఆమె ప్రారంభించారు. డాక్టర్ అఖిల్ నేతృత్వంలో 196 మంది రోగులకు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ ఫీవర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు మల్లేశ్, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి, మధు, వంశీ, మైసయ్య, మల్లయ్య, బుచ్చిబాబు, లక్ష్మయ్య, నర్సింహ, యువకులు, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



ఏఎస్‌ఐ గోపాల్‌ను సన్మానించిన సీఐ, ఎస్‌ఐ, సిబ్బంది

సీఐ శివప్రసాద్

కడ్తాల్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఎక్కడ విధులు నిర్వహించినా అంకిత భావంతో పనిచేయాలని సీఐ శివప్రసాద్ సూచించారు. పోలీస్‌శాఖకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. మండల కేంద్రం ఠాణాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన చంద గోపాల్.. ఏఎస్‌ఐగా పదోన్నతి పొంది షాద్‌నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాల్‌ను సీఐతో పాటు ఎస్‌ఐ వరప్రసాద్, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడారు. వృత్తి పట్ల బాధ్యత, అంకితభావం, ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్న ఉద్యోగులు.. ఎక్కడ పనిచేసినా గుర్తింపు పొందుతారని తెలిపారు. ఏఎస్‌ఐలు ప్రసాద్‌జీ, నిరంజన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..

యాచారం: విద్యుత్ ప్రమాదాలు జరిగితే కానీ అధికారులు స్పందించరా అని అని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్ ట్రాన్స్ అధికారులను ప్రశ్నించారు. గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, లో ఓల్టేజీ సమస్య తరచూ ఉత్పన్నమవుతుందని, దీంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్తింగ్ సమస్యను తీర్చాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జగన్.. ట్రాక్టర్ల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నీటిని పోయించారు.

సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధీ



తలకొండపల్లి: రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



కడ్తాల్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేసిన మహనీయుడు రాజీవ్
- రాజీవ్‌గాంధీ జయంతిలో వక్తలు

తలకొండపల్లి: దేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసి, ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేశారని గుర్తుచేశారు. రాజీవ్ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రయాణికులు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టం కావడానికి రాజీవ్ తెచ్చిన సంస్కరణలే కారణమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉండాలన్న ఉద్దేశంతో 18 ఏళ్లకే వారికి ఓటు హక్కును కల్పించి, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేశారని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ, యదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రమేష్, యాదయ్య, హరీశ్, వెంకటయ్య, డేవిడ్, శేఖర్, తిరుపతిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం

కడ్తాల్: ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజీవ్ జయంతి సందర్భంగా మండల కేంద్రం ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఇందులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, టౌన్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.



మాడ్గులలో.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులు

మరపురాని మహానేత



రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ఆమనగల్లు: దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని, ఆయన మరపురాని మహానేత అని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. రాజీవ్ జయంతి సందర్భంగా పట్టణంలోని రాజవ్ కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, బిచ్యానాయక్, ఖలీల్, ధనుంజయ, ఖాదర్, బాబా, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, అలీం, సురేశ్, శేఖర్‌గౌడ్, నాజర్, ఫిరోజ్, మల్లయ్య, యాదయ్య, విజయ్, మహేశ్, రఫి, హరిలాల్, శ్రీనివాస్‌రెడ్డి తదితరుల పాల్గొన్నారు.